# ఆలివ్స్ డెంటల్ వరల్డ్ ప్రథమ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ నల్లగొండ:** జగిని వారి ఆలివ్స్ డెంటల్ వరల్డ్ ప్రథమ వార్షికోత్సవం హైదరాబాద్ మాదాపూర్‌లో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్లో సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో ఆలివ్స్ డెంటల్ వరల్డ్ వారు కొత్త టెక్నాలజీ మిషనరీ తో ట్రీట్మెంట్ చాలా చక్కగా, మంచి అనుభవం గల డాక్టర్లతో దంత వైద్యశాల నడిపిస్తున్నరని ఇంకా చాలా అభివృద్ధి చెందాలని భగవంతుని ఆశీస్సులు ఉండాలని తెలిపారు.


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 09 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6





## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తగా ఉండాలని ఏఎస్ఐ సురేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్, మత్తు పదార్థాల వినియోగానాకి వ్యతిరేకంగా యువత పనిచేయాలన్నారు. యువత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కమలాకర్, అజ్మత్, కృష్ణమూర్తి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు ఆవిష్కరణలు

**ప్రజాపక్షం/ నల్లగొండటౌన్ :** నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన విద్యార్థులలో ఉన్న సృజనాత్మకను వెలికి తీసి కొత్త ఆవిష్కరణలను సృష్టించే విద్యార్థులు గా తీర్చిదిద్దడానికి శనివారం యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ లో చేరుటకు విద్యార్థులకు ఓరియంటేషన్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కో ఆర్డినేటర్ బి.అనిల్ మాట్లాడుతూ ఇంక్వి ల్యాబ్ ,యువ,ఇమాజిన్,యూనిసెఫ్ ,వై హబ్ ,యువత సంస్థలు సంయుక్తంగా సహాకారం అందిస్తూ విద్యార్దులు క్రమశిక్షణ తో చదువుతూనే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సృజనాత్మకత, నైపుణ్యాలతో తమ ప్రాంతంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ నూతన ఆవిష్కరణలు చెయ్యడానికి మూడూ దశలలో ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు సర్టిఫికెట్స్ రివార్డులు అందచేస్తూ యూత్ ఫర్ సోషల్



ఇంపాక్ట్ ప్రోత్సహిస్తూ అవకాశం కల్పిస్తుంది అన్నారు . ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ప్రొఫసర్ ఆఫ్ హిస్టరీ యన్ కోటయ్య,అసిస్టెంట్ ప్రొఫసర్ ఆఫ్ కామర్స్ యమ్ సావిత్రి,అంకుస్ , విద్యార్ధిని విద్యార్దులు,యన్ యస్ యన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల అనంత రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ,ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం వలన అందులోని కష్ట నష్టాలను కూడా తెలుసుకోగలుగుతారన్నారు. విద్యార్థులు వారి వారి పాత్రలకు తగినట్లుగా డ్రెస్ కోడింగ్ చేసుకొని రావడం హర్షనీయమని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉన్నత స్థానానికి ఎదగాలని , దేశంపై ప్రేమాభిమానం పెంచుకోవాలని తెలిపారు. స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు మంత్రులుగా,ఎంపిగా,ఎంఎల్ఏ గా,డిఈఓ,ఎంఈఓగా పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి, అలుగుబెల్లి స్పందన, పర్వత్ రెడ్డి, ఫాతిమా, జగన్ రెడ్డి, నగేష్, స్వామి, లక్ష్మణ్, సతీష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీజీలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

### విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**ప్రజాపక్షం/చండూరు:** విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించనున్నట్లు అని గాంధీజీ విద్య సంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యా సంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఒక్క రోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా , ప్రజాప్రతినిధులు గా, అధికారులుగా ,ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకుంటారని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉధ్యాయులుగా ,కలెక్టర్‌గా , డీఈఓగా ,ఎంఈఓ పాత్రలతో పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఎంతగానో ఆకర్షించింది. అనంతరం స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ,ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక , కందుల కృష్ణయ్య, ఉపాధాయులు ,విద్యార్థులు , పాఠశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## కళ తప్పిన కుంభం పుట్టినరోజు వేడుకలు..

# పడిపోతున్న ఎమ్మెల్యే గ్రాఫ్

### ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని భువనగిరి ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** కొత్త బిక్షగాడు పొద్దెరగడు అనే రీతిలోనైనా పుట్టిన రోజు వేడుకలను అధికారంలోకి వచ్చిన ప్రతి ఒక్క రాజకీయ ప్రజా ప్రతినిధి సపక్ష రాజకీయ మహారధులు ఎవ్వరైనా అంబరాన్నంటే విధంగా ఘనంగా జరుపుకోవాలని అనుకోవడం సర్వసాధారణంగా చూస్తూ ఉంటాం. కానీ 40 ఏళ్ల భువనగిరి రాజకీయ చరిత్రలో ఖిల్లాపై ఎమ్మెల్యేగా కాంగ్రెస్ జెండా ఎగరవేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మాత్రం కళావిహీనంగా తన గ్రాఫ్ దిగజారిపోయినట్లుగా ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా కంకణ బద్ధులై కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులుగా పేరు పొందిన ముఖ్య నాయకులు శనివారం ఆయన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండి తీవ్ర అసంతృప్తిలో ఉండటం అనే బహిరంగ విషయం బట్టబయలైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించినప్పటికీ ఎన్నో ఆశలతో నియోజకవర్గ ప్రజలు ఆయనను గెలిపించినప్పటికీ ప్రజల ఆకాంక్షలు అభివృద్ధి సంక్షేమాలను పక్కనపెట్టి కుల,సామాజిక వర్గ అంతర్గత కొమ్ములాటలకు తావిస్తూ అగ్నికి ఆజ్యం పోసే చందాన వ్యవహరిస్తున్న శైలి అందరిలో తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తూ అసంతృప్తిలో ఉన్నారని తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు.పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ముఖ్య నాయకులు సైతం ఎమ్మెల్యే అనుసరిస్తున్న పద్ధతి పట్ల గుర్రుగా ఉన్నారని విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యే తన పద్ధతిని వైఖరిని మార్చుకోకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలతో కలిసి పని చేయడానికైనా సిద్ధమనే సంకేతాలు వినిపిస్తున్నాయి.పైగా గత బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడిన కొందరు నేతలు గోడమీద పిల్లులుగా వ్యవహరిస్తూ పార్టీలు మారుతూ మళ్లీ కీలక నేతలుగా వ్యవహరిస్తూ ఉన్న విషయాలను పార్టీ కీలక ముఖ్య కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. నియోజకవర్గంలో ప్రక్క మండలాలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని పోచంపల్లి మండలానికి ఇవ్వకపోవడం పై కూడా అనేక అనుమానాలకు తావిస్తున్నాయని పెదవి విరిస్తున్నారు. ఎమ్మెల్యే ముఖ్యం కాదని తమకు రాజకీయ భవిష్యత్తు అధికారం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ముఖ్యమని ఎలాగైనా స్థానిక సంస్థల్లో పాగ వేయాలని చూసే ఆశావహులు ఏ పార్టీలతోనైనా కలిసి పనిచేసైనా సరే ఎలాగైనా విజయం సాధించాలని కసితో ఉన్నారని ఎమ్మెల్యేను నమ్ముకుంటే పరాభవం తప్పదని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. డబ్బుతోనే ఎన్నికల్లో గెలుస్తామనే ఎమ్మెల్యే నమ్మకం వట్టిదేనని ప్రజల విశ్వాసంతో పాటు అభివృద్ధి సంక్షేమము ప్రజలతో నిత్యం మమేకమై సేవ చేసే గుణం ఉన్నప్పుడే కొన్ని సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగిస్తారని గెలిపిస్తారనే చరిత్రను గుర్తుంచుకోవాలని మాట్లాడుకుంటున్నారు.

## అవినీతికి పాల్పడినందుకే ఆమ్ ఆద్మీని ఓడించారు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** అవినీతికి వ్యతిరేకంగా ఏర్పడిన ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతికి పాల్పడినందుకే ఢిల్లీ ప్రజలు ఓడించారని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఢిల్లీలో భాజపా విజయం సాధించడంతో స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచ కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అవినీతికి సహించరని, ఎవరు అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రజలు ఈ తరహా తీర్పు ఇస్తారన్నారు. అనేక హామీలతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకపోతే రానున్న రోజుల్లో వారికి ఇదే గతి పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, నాయకులు ఎండి అబిద్, చల్లమల్ల నర్సింహ్మా, పలస మల్సూర్ గౌడ్, సంద్యాల సైదులు, తాళ్ళపల్లి మధు, అనిల్, రాంరెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మణ్ రావు, నరేష్ పాల్గొన్నారు.





## ధర్నా జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/కోదాడ: కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న హైదాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన సిపిఎం పట్టణ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2025/26 బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని కేవలం కార్పోరేట్లకు అనుకూలమైన బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో వేలాదిమంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం.ముత్యాలు, కుక్కడపు నళిని, దాసరి శ్రీను, గొర్రెముచ్చు మరియన్న, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష



ప్రజాపక్షం/కోదాడ: నవోదయ విద్యాలయాల్లో 9, 11 తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, కెవిఎస్‌బిఎం జడ్పి బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సిసి రెడ్డి పాఠశాలల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారి సలీంషరిఫ్ తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులకు 181 మంది, కెవిఎస్‌బిఎం జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులకు 182 మంది, సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 274 మంది విద్యార్థులకు 216 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

## ఎఎస్‌ఐగా పదోన్నతి పొందిన ఖయ్యూంకు సన్మానం

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఖయ్యూం ఇటీవల ఏఎస్‌ఐగా పదోన్నతి పొందారు. కాగా శనివారం టిఎంఆర్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూర నాగరాజు ఆధ్వర్యంలో ఖయ్యూంను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఖయ్యూం నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహించారని, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత స్థానాలు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలంపల్లి శ్రీను, సిద్దెల రాంబాబు, చీమ శ్రీను, పంది ఏసు, బల్లూరి హుస్సేన్, కందుల శ్రీను, కుదుముల సైదులు, కలకొండ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట: తెలంగాణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్‌లు అన్నారు. శనివారం కేంద్ర కమిటీ పిలుపుతో జిల్లా కేంద్రంలోని పిఎస్‌ఆర్ సెంటర్‌లో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టజీవులను వ్యతిరేకించి ప్రభుత్వం దోపిడిదారులకు అనుకూలమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందన్నారు. ఉన్నత వర్గాల వారికి రాయితీలు, సబ్సిడీలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఉపాధి హామీ, ఆహార భద్రతల నిధులకు తూట్లు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించాలని, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, జిల్లా కమిటీ సభ్యులు వేముల పెద్ద నరసయ్య, నలుగురి రమేష్, లింగంపల్లి ఓంకార్, నక్క శ్రీనివాస్, గంట నాగరాజు, షేక్ ఆసిఫ్, నేతి వేణు, సోమగాని వెంకన్న పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎబిఎపి బలోపేతానికి సభ్యులు కృషి చేయాలి



ప్రజాపక్షం/సూర్యాపేట: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభను తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు సభ్యులు కృషి చేయాలని సంఘం ఉమ్మడి రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రాచర్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టివి పుల్లంరాజులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశంను అధ్యక్షులు రంగు ముత్యంరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని జిల్లాలో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. సంస్థ ద్వారా జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ ఆధ్వర్యంలో కేరళలో శబరిమల దేవస్థానం బోర్డుతో చర్చలు జరిపి భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. శబరిమలై సమీపంలో మండల పూజ, మకరవిళ్ళక్ సందర్భంగానే కాకుండా ప్రతినెల ఐదు రోజులు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ నలుమూలల నుండి వచ్చే భక్తుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంస్థ పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సిరిశెట్టి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి కర్నా సిద్దు, కోశాధికారి మూడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గంగాధర్ స్వామి, కమిటీ సభ్యులు బి భాస్కరచాచారి, మాధప్ప, ఇస్తావత్ నగేష్, రాము, భాస్కర్, సాగర్, గురువయ్య, కమిటి సభ్యులు సుంకాని శ్రీనివాస్, వాసు, యల్లేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మగ్గం నేసే ప్రతీ కార్మికుడికి త్రిఫ్ట్ పథకం వర్తింపు



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: మగ్గం నేసే ప్రతీ కార్మికుడికి జియో ట్యాగ్ చేసి కేంద్రం అందించే త్రిఫ్ట్ పథకం కచ్చితంగా వర్తిస్తుందని చేనేత కార్మికులకు లబ్ది జరిగి తీరుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీడి పద్మ ప్రకటించారు. పోచంపల్లి పట్టణ కేంద్రంలోని డై హౌస్‌లో శనివారం చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం అమలుపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని గతంలో జియో ట్యాగ్ కలిగిన, ప్రస్తుతం అర్హత గల ప్రతి నేత కార్మికుడికి జియో ట్యాగ్ కల్పించి చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిస్తామని స్పష్టం చేశారు. నిబంధనల మేరకు ప్రభుత్వం సూచించిన విధివిధానాల ప్రకారం కొత్తగా మగ్గం ఏర్పాటు చేసుకున్న ప్రతి చేనేత కార్మికుడికి ఏకధాటిగా మగ్గం నేసే చీర తయారీకి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ ఇచ్చి ప్రభుత్వం ద్వారా వచ్చే డబ్బులను ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పునరుద్ఘాటించారు. ఈ నెల 15లోపు అర్హత గల ప్రతి చేనేత కార్మికుడు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో చేనేత కార్మికులు మాస్టర్ వీవర్స్ వ్యాపారులు చేనేత కార్మిక సంఘాల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు సిల్క్ చీరల ఉత్పత్తిదారులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రెండో రోజు ఘనంగా పాతగుట్ట బ్రహ్మోత్సవాలు



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ఆలయానికి అనుబంధ క్షేత్రమైన పాతగుట్ట నారసింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలు నయనానందకరంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం రెండో రోజు ముఖ్య ఘట్టమైన ధ్వజారోహణ మహోత్సవాన్ని అర్చకులు వైభవోపేతంగా జరిపించారు. సామూహిక దీక్షాపరులైన వేదపారాయణికులచే చతుర్వేద పారాయణాలు, పురాణ, ఇతిహాస, ప్రబంధ, మూలమంత్ర, మూర్తిమంత్ర జపాలతో ధ్వజారోహణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజారోహణ ఉత్సవంలో భాగంగా గరుడాళ్వారుల ప్రతిమను తెల్లని వస్త్రంపై చిత్రించి, ధ్వజస్తంభానికి అలంకరించారు. అనంతరం గరుడ ముద్దలను గాలిలోకి ఎగురవేస్తూ నరసింహుడి కల్యాణానికి గరుత్మంతుడి ద్వారా సకల దేవతలను ఆహ్వానించే ఉత్సవాన్ని కనువిందుగా జరిపించారు. ధ్వజారోహణ ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు పాపవిముక్తి, గరుడ ముద్ద ప్రసాదాన్ని స్వీకరించిన మహిళలకు సంతాన ప్రాప్తి కలుగుతుందని అర్చకులు భక్తుల కు ప్రవచించారు.



## అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: ప్రజా సమస్యలపై అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పెన్‌పహాడ్ మండలం భక్తాళపురం గ్రామంలో అమరవీరుల పేరుతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గ్రామం నుండి అనేక మంది పోరాడి అమరులయ్యారని గుర్తు చేశారు. భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా చేతపట్టి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర ఈ గ్రామానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, అర్వపల్లి శ్రీరాములు, దనియాకుల శ్రీకాంత్, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రూరల్ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, చిన్నపంగు నరసయ్య, మద్దె అంజిబాబు, ఇరుగు రమేష్, భాగ్యం పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/మోతె: మండలంలోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999/2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం రాఘవపురం ఎక్స్‌రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు యాదగిరి, గోవర్ధన్ రెడ్డి, నర్సిరెడ్డి, ఖాజాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టిపల్లి సైదులు, బయ్య గంగరాజు, కోలా కృష్ణ, కారింగుల వెంకన్న, బర్ల చౌదరి, ఝాన్సీ, రేణుక, రవి, నూర్జహాన్, శైలజ, రమేష్, జానయ్య, భిక్షం, రమాదేవి, జగదీష్, నవీన్, నాగయ్య, సునీత, తిరుపతయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బద్దం అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడంతో ఆయన కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్యలు శనివారం వారి కుటుంబంలో జరిగిన దశదినకర్మలో పాల్గొని రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోస్కొండ సంజీవరావు, కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి, మండల కోశాధికారి కే.అనురాధ, డీలర్లు టి.ఉమారాణి, ఎం.బాలమణి, బాలు నాయక్, లక్ష్మీ బాలన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10 శ్రీసాయి గాయత్రి విద్యాలయంలో సైన్స్‌ఫెయిర్

ప్రజాపక్షం/మునగాల: ఈనెల 10వ తేదీన శ్రీసాయి గాయత్రి పాఠశాలలో మండల సైన్స్‌ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్‌లో ప్రయోగాత్మకంగా చేపట్టిన పలు అంశాలను విద్యార్థులకు వివరించేందుకు మా పాఠశాల నుండి విద్యార్థులు పలు రకాల సైన్స్ పరికాలను రూపొందించారని, వీటిని చూసేందుకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తిలకించాలని కోరారు.

## మూడు టాక్టర్లపై కేసు నమోదు

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని కొరటికల్ గ్రామ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టాక్టర్లను మైనింగ్ అధికారులు శనివారం పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ తరలించి మూడు ట్రాక్టర్ల పై వాల్టా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మైనింగ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు మాట్లాడుతూ ఇలాంటి అనుమతులు లేకుండా వాగుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహాశివరాత్రి వేడుకలకు ఆహ్వానం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నార్కట్పల్లి పట్టణంలో బస్టాండ్ వద్ద గల శివాలయాలో జరిగే మహాశివరాత్రి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నార్కెట్ పల్లి తాజా మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సట్టు సత్తయ్య. పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, శివాలయం చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్. ప్రజ్ఞాపురం సత్యనారాయణ. వేముల నరసింహ. ఆలయ అర్చకులు భగవాన్ శర్మ, ఇడుకుల్ల సంపత్ ఎస్ కె సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని సాధారణ సెలవుదినంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/అనంతగిరి :** గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దారావత్ సైదులు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 15 కోట్ల మంది, రాష్ట్రంలో 40 లక్షల మంది లంబాడీలు జీవిస్తున్నారని, ప్రభుత్వం సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకోవాలన్నారు. అంతే కాక సేవలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు.

## అన్నదానం, ప్యాడ్ల పంపిణీ

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప జన్మదినం సందర్భంగా నార్కట్ పల్లి పట్టణం లో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు,నిరుపేద లకు, అభాగ్యులకు బిక్షాటకులకు సుమారుగా 100మందికి పైగా నార్కట్ పల్లి మండలం మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సతీమణి దూదిమెట్ల అండాలు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమం లో నార్కట్ పల్లి తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, మట్టిపల్లి రాజు, మట్టపల్లి నాగరాజు, కంబాలపల్లి లింగస్వామి, ముక్కిరి మహేష్, జెనిగా ఐలయ్య, జెనిగా వెంకన్న,మట్టపల్లి నరేష్ పాల్గొన్నారు. మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో:మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నక్కలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.



# ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** టిజి ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి యూనియన్లను పునరుద్ధరించాలని జేఏసీ రాష్ట్ర నాయకులు కె ఎస్ రెడ్డి డిమాండ్ చేశారు. టిజి ఆర్‌టిసి జేఏసీ నల్లగొండ డిపో ఆధ్వర్యంలో సమ్మె సమాయత్తంలో భాగంగా శనివారం నల్లగొండ డిపోలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో జేఏసీ ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీ ఎప్పుడూ పిలుపునిచ్చినా సమ్మెలో పాల్గొనటానికి కార్మికులు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి యూనియన్లను పునరుద్ధరించాలని,అదేవిధంగా 2021 వేతన సవరణ వెంటనే చేయాలన్నారు. 2017 వేతన బకాయిలు వెంటనే చెల్లించి సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, రాబోయే ఎలక్ట్రిక్ బస్సులను ప్రయివేటు వ్యక్తులకు కా కుండా ఆర్టీసీ యే నిర్వహించేవిధంగా చూడాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సులకు వచ్చే సబ్సిడీని ఆర్‌టిసికే చెందేవిధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌టిసిలో ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని, బ్రెడ్ విన్నర్ స్కీం ద్వారా చేపట్టే నియా మకాలు రెగ్యులర్ ప్రాతిపదికన చేపట్టి పిఎఫ్. సిసిఎస్ లకు, చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బాసాని వెంకటయ్య, జిల్లా నాయకులు ఎన్ఆర్ సి రాజు, డిపో నాయకులు , ఏ ఎల్ స్వామి , ఎ సత్తయ్య, కే వైఎల్రెడ్డి, బి లింగయ్య, ఎ .శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాత మండల, గ్రామశాఖ కమిటీలన్నీ రద్దు



**ప్రజాపక్షం/మోటకొండూరు:** టిపిసిసి, డిసిసి, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని కాంగ్రెస్ పార్టీ పాత గ్రామ శాఖలు, మండల కమిటీని రద్దు చేస్తున్నట్లు మండలంలో త్వరలో నూతన గ్రామ కమిటీలు మండల కమిటీ పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ తెలిపారు. ఆదేశాలను అందరు గమనించి తదుపరి నిర్వహించే నూతన కమిటీలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంతం మోహన్ రెడ్డి, వంగాల మల్లేష్ గౌడ్, జూకంటి మధు, భూమండ్ల శ్రీనివాస్, గిరబోయిన మల్కయ్య, రేగు శ్రీనివాస్, సునిల్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/నందికొండ:** తీవ్ర మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నందికొండ మున్సిపాలిటీ పరిధి లోని స్థానిక హిల్ కాలనీలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే హిల్ కాలనీకి చెందిన బండ్ల సందీప్ కుమార్ (29) గత కొంతకాలంగా మానసిక వేదనతో బాధపడుతున్నాడని తనకు జీవితం మీద విరక్తి చెందుతుందని నేను ఇక బ్రతకను చనిపోతా అంటూ తరచూ తన స్నేహితులతో తెలియజేసేవాడని అయితే శనివారం తెల్లవారు జామున 12.30 నిమిషాలకు తనకు సన్నిహితంగా ఉండే ఒక స్నేహితుడికి ఫోన్ చేసి చనిపోతున్నట్టు తెలియజేశాడని అతను ఎంత వారించినా వినకుండా ఉరివేసుకుని ఆత్మహ త్యచేసుకోవడంతో ఉదయాన్నే వచ్చి ఎంత పిలిచినా, పలకకపోవడం, ఫోన్ చేసినాస్పందించకపోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అతని స్నేహితులు తెలియజేశారు. యువకుని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు.అయితే గతంలో మృతిని తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోగా ఇప్పుడు ఇతడు చనిపోవడం గమనార్హం.

## ఎస్‌సి వర్గీకరణతో మాదిగలకు న్యాయం

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండేటి



**ప్రజాపక్షం/ నల్లగొండటౌన్ :**30 ఎండ్ల ఎస్సీ వర్గీక రణ పోరాటానికి ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీతో న్యా యం జరిగిందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసి నిలబెట్టుకున్నాడని అన్నారు. ఎస్‌సి వర్గీకరణపై నలుగురు మంత్రులతో కమిటీ, హైకోర్టు జడ్జి షమీమ్ అక్తర్ తో ఏకసభ్య కమిషన్ వేసిందని తెలిపారు. కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన వెంటనే ఈనెల 4న ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదట ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాడని అన్నా రు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసి ప్రధాన కార్య దర్శి అల్లంపల్లి జానయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు, తోలకొప్పుల గిరి, నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకుడు నకరేకంటి సైదులు, కొండ భాస్కర్, కొండేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** కొండమల్లేపల్లి మండల మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిల కుమార్తె సంజనరెడ్డి వివాహం రాం నితిన్‌రెడ్డితో శనివారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కేఎల్‌సిసి కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల కు దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ హాజరై వధూవ రులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి సలహాదారురు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్యనాయక్, ఏకుల సురేష్, మాజీ ఎంపిటిసిలు జగన్, రమావత్ రాణిరాజు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో 2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు శనివారం స్థానిక కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. మిత్రులంతా ఒక చోట కలవడంతో అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆట, పాటలతో సందడి చేశారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, దుండిగళ్ల అశోక్, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సులేమాన్, చక్రదర్, యాదయ్య, వజిర్, పూర్వ విద్యార్థులు డా. రసూల్, ప్రవీణ్, లక్ష్మ య్య, రఘు, రాజశేఖర్, కిరణ్, కార్తీక్, దీప్ల, హనుమా, శివ, సంధ్య, సునిత, అన్నపూర్ణ, రచన పాల్గొన్నారు.

## తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** అప్పుడే పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని ప్రాజెక్టు సూపర్వైజర్ పరిమి రజిని అన్నారు, శనివారం మండలంలోని శెట్టిపాలెం ఇటిక్యాల 1 అంగన్వాడి కేంద్రాలలో బంటు చైత్ర,నక్క వేదాంత లకు అన్న ప్రాసన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే పట్టించాలని ఆరు నెలల తరువాత అనుబంధ ఆహారం తినిపించాలని అన్నారు, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటికాల వన్ ఏ డబ్ల్యూ సి ఆర్గనైజర్ విజయ్ చిన్నారులకు పలకలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ విమల,పద్మ,యాదమ్మ ,ఏఎన్ఎం కవిత,ఆశా వర్కర్ కౌసల్య ఆయాలు పాల్గొన్నారు.

## ఈనెల 12 వరకు చివరి తేదీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రామన్నపేట డిగ్రీ కళాశాలలో 2019 20 సంవత్సరానికి ముందు డిగ్రీ చదివి పూర్తి చేయలేకపోయిన విద్యార్థులకు సువర్ణ అవకాశాన్ని మహాత్మగాంధీ యూనివర్సిటీ కల్పిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం అన్నారు. 201920 సంవత్సరాలకు ముందు డిగ్రీ చదివి బ్యాక్‌లాగ్ పేపర్స్ ఉన్న విద్యార్థులు పరీక్ష ఫీజును చెల్లించడానికి చివరి తేదీ ఈనెల 12 వరకు ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డ్రైవర్ల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సూర్యాపేట డిపోలో త్వరలో ప్రారంభమయ్యే జెపిఎం ఎలక్ట్రికల్ బస్సులు నడిపేందుకు డ్రైవర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యూనివర్సల్ మొబిలిటి కంపెనీ ఆపరేషన్ మేనేజర్ ఆర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల హెవి లైసెన్స్ బ్యాడ్జీతో పాటు హెవి వెహికల్స్ నడిపిన అనుభవం ఉండాలని తెలిపారు. పదవ తరగత చదివి 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. లైసెన్స్ బ్యాడ్జీతో, ఆధార్ కార్డు, పోటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 8639001701, 7382835217ను సంప్రదించాలని కోరారు.

## రూ.4లక్షలు విరాళం



**ప్రజాపక్షం/ హాలియా:** హాలియాలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం రోజు నిర్వహించే మహా అన్నదాన కార్యక్రమానికి హాలియా కు చెందిన బండి లక్ష్మీనారాయణ దంపతులు నాలుగు లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. శనివారం హాలియా ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులకు బండి లక్ష్మీనారాయణ దంపతులు అన్నదాన కార్యక్రమానికి రూ.4 లక్షల విరాళాన్ని అందజేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చైర్మన్ మేడిపల్లి మోహన్ రావు, కాకునూరు నారాయణ గౌడ్, పాండు నాయక్, వడ్డే సతీష్ రెడ్డి, వెంకటేశ్వర్లు గౌడ్ ఉన్నారు.

## దైవ చింతనతో ప్రశాంతత

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** దైవ చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు వడ్త్య రమేష్‌నాయక్‌లు అన్నా రు. శనివారం వారు మండల పరిధిలోని గౌరికుంట తండాలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి పెద్ద పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ, ప్రసాదాలు తీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్‌లాల్, బాల్య, స్వామి, కృష్ణ, బాలు, స్వామి, వినోద్, శంకర్, గోపాల్, దాసు, శక్కు, శివ తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమహోత్సవం



**ప్రజాపక్షం/ హాలియా:** హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ గోవిందమాంబదేవి సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి శివ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవ శనివారం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం తెల్లారుజమున సుప్రభాత సేవ, గణపతి పూజ, మూల విరాటులకు పంచసూక్త పారాయణంతో పంచామృత అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, కళ్యాణమూర్తులకు అభిషేకం, బిందెతీర్థం, ఎదుర్కోలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు . కళ్యాణం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చెన్నోజు మోహనాచారి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కాతోజు ఎల్లయ్యచారి, స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు కటకం మురళిచారి, గౌరవ అధ్యక్షులు మునగాల పురుషోత్తంచారి, ఓరువాల నారాయణచారి, బొడ్డుపల్లి రాంచందర్, కటకం శంబయ్య చారి, దారోజు శ్రీనివాస్ చారి, ప్రధానకార్యదర్శి: చేపూరి కొండలచారి, నాగార్జున పరిపూర్ణచారి, నారోజు సత్యాచారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** అడ్డం వచ్చిన కుక్కను తప్పించబోయి వ్యక్తి ద్విచక్ర వాహనంపై నుండి పడి గాయలపాలైన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిలో గల ముత్తిరెడ్డిగుడేంలో వైన్స్ ఆవరణలో చోటు చేసుకుంది. హైదారాబాద్‌లోని నాచారంకు చెందిన పటేర్ విరన్న(50) తమ వ్యక్తి గత పనుల రీత్యా తమ స్వంత గ్రామం ఆలేరుకు ఉదయం బయలుదేరాడు. రాయగిరి నుండి ఆలేరుకు వెళ్ళాల్సి ఉండగా దారి తప్పి మోత్కూరు రహదిరిలోకి వచ్చాడు. అలా ప్రయాణిస్తున్న క్రమంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామ శివారులో గల వైన్స్ ఆవరణలో ఒక కుక్క అతని వాహనానికి అడ్డుగా రావడంతో సడన్ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా తన వాహనం పై నుండి కింద పడడంతో తలకు, మోచేతికి గాయాలు అయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు అతన్ని రోడ్డు పక్కకు పడుకోబెట్టి అంబులెన్స్‌కి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్‌లో క్షతగాత్రున్ని భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రాణాపాయం తప్పినట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం.

## ఆడపిల్లతో పాటు మొక్కలను పెంచాలి




**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఆడపిల్లతో పాటు అంగన్వాడి పరిశ్రమ ప్రాంతాల్లో మొక్కలు పెంచాలని జిల్లా మహిళా సాధికారత కేంద్ర జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నిఖిత తెలిపారు. శనివారం మండలంలోని ఎర్రబెడ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల యాపగోని తండాలో అంగన్వాడీ కేంద్రంలో భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా సాధారికత బృందం ఆడపిల్లలు పుట్టిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిఖిత మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే.కరుణ, ఏఎన్ఎం కవిత, అంగన్వాడి టీచర్ బానోత్ విమల, ఆశా వర్కర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ధర్నా జయప్రదం చేయండి

**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి:** నార్కట్ పల్లి మండల కేంద్రంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సమావేశం చెరుకు పెద్దులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు, రైతులకు, కూలీలకు, దళితులకు, పూర్తిగా అన్యాయం జరిగిందని ఈ బడ్జెట్ పేదోల బడ్జెట్ కాదని పెద్దోళ్ల బడ్జెట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జాల.యాదమ్మ, కుమ్మరి శంకర్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కల్లూరి కంతమహేశ్వర్, కట్ట రామచంద్రం, బొల్లెద్దు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

### మహాధర్నాను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న బీజేపి నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఈనెల 10న ప్రజాసంఘాల ఆద్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. మహాధర్నాకు రైతులు, కార్మికులు, విద్యార్థి, యువజన సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, మత్స్యసహకార సంఘంజిల్లా నాయకులు కందుల హనుమంతు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, మేడి గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మహాదేవపూర్ గ్రామంలో శ్రీ అక్కన్న మాదన్న వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు పనులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని కొనియాడారు. అనంతరం బీబీనగర్ ఏమ్స్ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమంతో పాటు పిఆర్‌జి గార్డెన్లో జన్మదిన కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొలిచేల్మల శ్యామ్ దేవి సింగ్, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ శివారెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి జన్మదినం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప వీరేశం జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో ఆమెతో కాంగ్రెస్ మహిళా నాయకురాలు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి, పల్లివాడ మాజీ సర్పంచ్ కడమంచి సంధ్య, మునిపంపుల గ్రామ శాఖ అధ్యక్షురాలు సద్దల మంగమ్మ, ఉపాధ్యక్షురాలు అయ్యాడపు కవిత, గ్రామశాఖ అధక్షురాలు దండిగ సుగుణ పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపుపై సంబరాలు








**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భారతీయ జనతా పార్టీ భూధాన్ పోచంపల్లి పట్టణ శాఖ డబ్బీకార్ సాహేష్, మండల శాఖ గుండ్ల రాజు ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో పోచంపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక కృష్ణ, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చోక్కారెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తండా రమేష్, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బసవయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 27 సంవత్సరాల తర్వాత గెలిచిన సందర్భంగా చండూరు మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు సంబరాలను నిర్వహిం చుకున్నారు. బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆద్వర్యంలో చండూరు సెంటర్‌లో బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం , నకిరెకంటి లింగస్వామి, అన్నెపర్తి యాదగిరి , బోడ ఆంజనేయులు , రవిరాల శ్రీను, తడకమళ్ళ శ్రీధర్ పాల్గొన్నారు.


**ప్రజాపక్షం/భువనగిరి :** దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తామని గద్దెనెక్కిన ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవల్ సర్కారుకు అక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ రావు, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బ్రెయిన్‌స్ట్రోక్‌తో సిపిఐ నాయకుడు అప్పారావు మృతి

**- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు, గూడూరుపాడు సిపిఐ శ్రేణులు**







**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని గూడూరుపాడు గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు పల్లపాటి అప్పారావు(48) బ్రెయిన్‌స్ట్రోక్‌తో శనివారం ఇంటి వద్ద హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా పార్టీ భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే హైదరాబాద్‌లోని సిపిఐ కార్యాలయంలో మీటింగ్ నుంచి ఫోన్ ద్వారా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగంహేమంతరావు, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, నివాళిని అర్పించారు. అప్పారావు హఠాన్మరణంతో కుటుంబ సభ్యులు, ఆ శాఖ సిపిఐ శ్రేణులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సింగు నరసింహారావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, యడ్లపల్లి శంకరయ్య, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు వెంపటి సురేందర్, బండి ఉపేందర్, మారుతి రామారావు, దొడ్డ వాసయ్య, కర్ణం పెద్ద ఉపేందర్, పొడేటి అంజయ్య, ఎర్రబోయిన వెంకటనరసయ్య, బండి పెద్ద ఉపేందర్, చల్లా రామకృష్ణ, పోటు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు దొబ్బల మురళి

**సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల, కొండపర్తి**



**ప్రజాపక్షం/చింతకాని :** సీపీఐ సీనియర్ నాయకులు రాఘవాపురం గ్రామానికి చెందిన దొబ్బల మురళి రోడ్డు ప్రమాదంలో గురువారం రాత్రి మృతిచెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు రాఘవాపురం చేరుకొని మురళీ మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురళి బ్రతికినంత కాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.కొదుమూరు, రాఘవాపురం గ్రామాల్లో శాఖ పునః నిర్మాణంలో మురళి పాత్ర ఎనలేనిదన్నారు. మురళి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మురళి కుమారులు శ్రీధర్,రమణలను ఒదార్చి ధైర్యం చెప్పారు.నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు కూచిపుడి రవి, మండల సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, నాయకులు కొల్లి సీతయ్య, దొబ్బల వెంగళరావు,అప్పారావు, లక్ష్మయ్య, బాబు, బాలాజీ, కొల్లి రవి, గోవిందరావు, ఆళ్ల రవీందర్, సింగారపు సత్యనారాయణ, నక్కనబోయిన కృష్ణ, నారపోగు నాగార్జున, చ లమల అనిల్, కాంగ్రెస్ నాయకులు పెంట్యాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలి

**-మంత్రి తుమ్మలను కలిసిన కమ్మ మహాజన సంఘం కమిటీ**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ కమ్మ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలని ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని నూతన కమిటీ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారా సంఘానికి మంచి పేరు తీసుకు రావాలని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షులు కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోత్కూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, సంఘం నాయకులు పునుకొల్లు రాంబ్రహ్మం, రావూరి సైదబాబు, రాంబాబు, తాళ్లూరి మురళికృష్ణ, బండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో ముగిసిన స్పోర్ట్స్ మీట్






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ శనివారం ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, హార్డిల్స్, టెన్నికాయిట్ తదితర పోటీలను నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ విద్యార్థులు గెలు పొటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ఏసిపి అభినందించారు. కరస్పాండెంట్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థి క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రతి ఏడాది స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, జానపద, సంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో మంత్రి తుమ్మల పూజలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని 54వ డివిజన్ టిడిపి ఆఫీస్ పక్కన గల రామాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రామాలయం ఆరవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయ ఇంచార్జి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయం పక్కన గల హాల్ నందు నిర్వహించే ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారని వారు తెలిపారు.ఈ సమావేశానికి ఖమ్మం నగర, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మార్కెట్, ఆత్మ కమిటీ ఛైర్మన్, డైరెక్టర్లు, సొసైటీ ఛైర్మెన్లు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# ఎస్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన వేద వర్షిత



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన చీదిరాల వేద వర్షిత ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్) స్కాలర్‌షిప్‌కు ఎంపికైంది. వేలాది మంది వ్రాసిన ఈ పరీక్షకు వైరా నుండి తను ఎంపికైంది. వేద వర్షిత వైరాలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 8వతరగతి చదువుతుంది. వేద వర్షిత సాధించిన ఈ విజయానికి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం వెంకట మల్లేశ్వరి, ఉపాధ్యాయులు గాయత్రి, సరళ, రమాదేవి, నాగమణి, సుశీల, రాణి, రామలక్ష్మి, బాదంశెట్టి వాసు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# 10న సిపిఐ మండల సమితి సమావేశం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని ఎం. వెంకటాయపాలెం గ్రామంలో సిపిఐ మండల సమితి సమావేశాన్ని 10వ తేదీ(సోమవారం) నిర్వహిస్తున్నట్లు మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ సమావేశం ఉదయం 11గంటలకు ప్రారంభం కానుందని, జిల్లా సమితి, మండల సమితి సభ్యులు హాజరుకావాల్సిందిగా కోరారు. దీనికి సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్‌తో పాటు పలువురు నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎస్‌బిఐటి విద్యార్థులు ఎంపిక



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎస్‌బిఐటి కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాష్ట్ర స్థాయి డిప్లొమా స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భాగంగా ఈనెల 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో జరిగే పోటీలకు తమ కళాశాల జట్టు ఎంపిక కావడం గర్వనీయమన్నారు. గత నెల కొత్తగూడెం రుద్రంపూర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఆరు జట్లు పాల్గొనగా తమ కళాశాల జట్టు విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి ఖమ్మంజిల్లా ఖ్యాతిని చాటలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను యాజమాన్యం అభినందించింది. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు, డిప్లొమా ఏవో జహీరుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్లు జగదీష్, శివాజి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా ఆటోడ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఆటోడ్రైవర్ అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘట న మండల పరిదిలోని గోపవరం గ్రామం గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్రిడ్జ్ ప్రక్కన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన చాట్ల భిక్షం (45) కొణిజర్ల నుంచి నాగిలిగొండవరకు రోజు ఆటో నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం గ్రామస్థులు గ్రీన్‌ఫీల్డ్ హైవేరోడ్డు దగ్గరలో గోపవరం రోడ్డు ప్రక్కన మృతదేహం పడి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందిం చారు. విషయం తెలుసుకున్న వైరా ఏసీపి రెహమాన్, వైరా సిఐ సాగర్, కొణిజర్ల ఎస్సై సూరజ్, చింతకాని ఎస్సై నాగుల్‌మీరా సంఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య సుజాత, కుమారులు శ్రీరామ్, రామ్‌చరణ్ లు ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీరామ్ ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోదండ రాముని ద్విదశాబ్ది ఉత్సవాలు

## -11న ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం



ప్రజాపక్షం/బోనకల్ : బోనకల్ మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ కోదండ రాముని ద్విదశాబ్ది ఉత్సవాలు ఈనెల 11న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ద్విదశాబ్ది సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. చైతన్యానికి ప్రతీక గ్రామంగా చెప్పుకునే రాపల్లి గ్రామంలో ప్రజలంతా ఏకమై శ్రీ కోదండ రామాలయాన్ని నిర్మించారు. అంతకు ముందు ఊరికి వెలుపల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మాత్రమే ఉండేది. భక్తులు ఇబ్బందులుపడుతున్నారన్న ఆలోచనతో 2004 జూన్ రెండవ తేదీన శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి వేద పండితుల ఆశీర్వచనముల మధ్య శంఖుస్థాపన చేశారు. అప్పట్లో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ గ్రామ ప్రజలు, భక్తులు విదారంగా వ్యవహరించారు. స్థాయికి మించి దేవాలయ నిర్మాణానికి సహకరించారు. 2005 ఫిబ్రవరి 15న వేద మంత్రోచ్చరణల నడుమ వేలాది మంది భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ కోదండరాముడు కొలువుదీరాడు. గ్రామానికి దాతల సహకారం ఈ సందర్భంగా స్ఫూరణకు తెచ్చుకోవాలి. స్థలం నుంచి మొదలు ధ్వజస్తంభ ప్రతిష్ట గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ తల్లికి గుడి నిర్మాణం, ఆంజనేయ స్వామిని ఊరి వెలుపల నుంచి తెచ్చి గ్రామంలో ప్రతిష్టించడం, భక్తుల సౌకర్యార్థం గదుల నిర్మాణం, ప్రహరీ గోడ, కళ్యాణ మండపం, బోరు ఏర్పాటు వరకు గ్రామానికి చెందిన వివిధ కుటుంబాలు భారీ విరాళాలు ఇచ్చి శ్రీ కోదండ రామాలయం భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలతో రూపుదిద్దుకుంది. అప్పటి నుంచి నిత్య పూజలతో శ్రీ కోదండ రామాలయం అలరారుతుంది. గాదె సత్యనారాయణ రెడ్డి నిర్మాణ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించగా శ్రీరామ భక్తుడు రామదాసు కుటుంబం అందించిన సహకారం, సేవలు మరువలేనివి.

**ప్రత్యేక పూజలు : ఛైర్మన్**



ద్విదశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ మందడపు చంద్రశేఖర్‌రావు తెలిపారు. రెండు దశాబ్దాలుగా రాపల్లి గ్రామంలో కొలువైన శ్రీ కోదండ రాముని ద్విదశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాల సాధన




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటి అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం జరిగిన యుద్ధభేరీ సన్నాహక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏళ్లుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని కాని జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమన్నారు. ఇప్పటికే అనేక మార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కాని అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీతో పాటు ప్రెస్‌క్లబ్ కమిటీతో కలిసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దెటి రమేష్‌బాబు, ప్రెస్‌క్లబ్ వేదికగా యుద్ధభేరీ మోగించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టిజెఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ కోశాధికారులు నామ పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం. వీరస్వామి తెలిపారు. శనివారం సహాయ కమిషనర్ కార్యాలయంలో వివిధ దేవాలయాల కార్యనిర్వహక అధికారులు, నిర్వహక అధికారులు, ఆలయ అర్చకులు, ఛైర్మన్లతో సహాయ కమిషనర్ వీరస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహాశివరాత్రి సందర్భంగా వివిధ ఆలయాల వద్ద చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆలయాల వద్ద చలువ పందిళ్లు, క్యూలైన్స్, పారిశుధ్యం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, రవాణా సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం సహాయ కేంద్రాలను దేవాలయాల వద్ద అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్లు, కార్యనిర్వాహక అధికారులు, నిర్వహణ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

**పల్లిపాడు వద్ద చెట్లు నరికివేత**







ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు కోల్డ్‌స్టోరేజ్ సమీపంలో నేషనల్ హైవే ప్రక్కన ఉన్న పచ్చని పెద్ద పెద్ద చెట్లని వారి సొంత అవసరాల కోసం నరికివేశారు. ఒక పక్క రోడ్ల ప్రక్కన పెద్ద ఎత్తున మొక్కలను పెంచుతుంటే దానికి విరుద్ధంగా వారి వ్యాపార సముదాయాలకు అడ్డొస్తుందని పెద్దపెద్ద వల్లని నీడనిచ్చే చెట్లను నరికారు. అసలే ఎండలు ప్రారంభమయ్యాయి. పల్లిపాడు సమీపంలోకి రాగానే ఎంతోమంది వాహనదారులు అక్కడ ఉన్న పచ్చని నీడ క్రింద సేద తీర్చుకుంటున్నారు. అలాంటి పట్టణ చెట్లను ఇప్పుడు నరికారు. చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అన్నిదానాల్లో కన్నా అన్నదానం మిన్న



ప్రజాపక్షం/ మధిర : అన్ని దానాల్లో కన్న అన్నదానం మిన్న అని శ్రీ కళ్యాణ వెంకటేశ్వస్వామి ఆలయ కమిటీ సభ్యులు కపిలవాయి జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం అన్న గోవిందం కార్యక్రమంలో భాగంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామి వారికి 18వ వార్షికోత్స వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దాతలు కపిలవాయి మల్లికార్జున్‌రావు, ధనలక్ష్మి, పుల్లఖండం చంద్రశేఖర్, పద్మావతి, రాళ్లబండి వెంకటసుబ్బయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా ఫ్రూట్స్ డే




ప్రజాపక్షం/ మధిర : మధిర పట్టణం లోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నందు శనివారం ఫ్రూట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బి.అంజన బాబు మాట్లాడుతూ విద్యార్థులకు పండ్లు, కూరగాయల్లో ఉండే పోషకవిలవలు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల మానసిక వికాసానికి దోహదపడుతాయని, విద్యతో పాటు ఆటపాటలతో వత్తిడి లేని విద్యనందించటమే శ్రీనిధి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, టీచర్స్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థలదాత రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మఠం ఆస్థాన పండితులు రామదుగు నర్సింహాచారి ముఖ్యఅతిథులుగా పాల్గొని వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విశ్వాన్ని శాసించిన విశ్వకర్మ కాలజ్ఞాన రచన కర్త శ్రీ పోతులూరి వీరబ్రహేంద్రస్వామి విగ్రహావిష్కరణ ఎంతో మహోన్నతమైందని, ఈ కులంలో పుట్టిన మనం ఎంతో అదృష్టవంతులమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బాజోజు శేషభూషణం, గౌరవ సలహాదారులు ఇందోజు బ్రహ్మయ్య, బండారు వీరబ్రహ్మం తాటికొండ సత్యనారాయణ, కొక్కొండ సత్యం, నర్సింహాచారి, సుబ్రహ్మణ్యం, వెంకటాచారి, కత్తరోజు సునీత, విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో బిజెపి విజయోత్సవ సంబరాలు



ప్రజాపక్షం/ తల్లాడ : దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పార్టీ అధిక అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుని విజయం సాధించడం పట్ల బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మెయిన్ రోడ్డులో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉంటేనే దేశ ప్రగతి సాధ్యమని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ సమానంగా అందుతున్నాయని అన్నారు. బిజెపి పార్టీ మీద, ప్రధాని నరేంద్రమోదీపైన ఉన్న నమ్మకంతోనే ఢిల్లీ ప్రజలు బిజెపికి పట్టం కట్టారని, ఢిల్లీ ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజావత్ బాలాజీ, సంగీతం సాయిచంద్, చోడ నాగేశ్వరరావు, కటిక నర్సింహారావు, పులి వెంకటేశ్వర్లు, ఉదయగిరి రామారావు, వేము అశోక్, పుల్లారావు, బత్తుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.